క్లుప్తంగా

వల్లూరమ్మకు ప్రత్యేక పూజలు



టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకాలు, కుంకుమ పూజ, గోత్రనామార్చనలు, మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇచ్చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రమేష్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు ఉమాశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు 447 మంది ఓటింగ్

కొండపి (సింగరాయకొండ): నియోజకవర్గంలో ఉన్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఆదివారం నాడు 447 మంది వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. శనివారం పీఓ, ఏపీఓలకు నిర్వహించామని, ఆదివారం నుంచి మంగళవారం వరకు 1172 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందని తెలిపారు.

751 పోస్టల్ బ్యాలెట్లు నమోదు

కనిగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్లో వివిధ శాఖల ఉద్యోగులు 751 మంది బ్యాలెట్ ఓట్లను వినియోగించుకోగా, హోం బ్యాలెట్ ఓట్లను 91 మంది వినియోగించున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 2,662 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు దరఖాస్తు చేసుకోగా... తొలి రోజు 500ల మంది, రెండో మొత్తం (ఓపీఓలు, హోం ఓట్లు కలిపి) 842 ఓట్లను వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ పి.జాన్ ఇర్విన్ తెలిపారు.

ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డిని గెలిపించండి



ప్రచారం చేస్తున్న నేతలు

కొండపి (సింగరాయకొండ): మండలం అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపు కృషి చేయాలని కొండపి సొసైటీ అధ్యక్షుడు బొక్కిసం ఉపేంద్ర చౌదరి అన్నారు. ఆదివారం కట్టవారిపాలెంలో ప్రచారం చేపట్టారు. బొక్కిసం సుబ్బారావు, కోటపాటి చంద్ర, సింగయ్య పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన చంద్రబాబు



కందులూరు ఎస్సీ కాలనీలో పర్యటిస్తున్న జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు

టంగుటూరు: చంద్రబాబు 2020 విజన్ పేరుతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ నిధులు సంక్షేమ పథకాల పేరుతో జన్మభూమి కమిటీ మెంబర్లకు కట్టబెట్టి నిరుద్యోగుల కడుపుకొట్టారని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు అన్నారు. మండలంలోని కందులూరులో దళిత సంఘాల ఐక్య వేదిక అధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తరపున ఆదివారం ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికీ తిరిగి జగనన్న చేసిన మంచి పనులు వివరించారు. పేదలు, ముఖ్యంగా ఎస్సీలు బాగుపడాలంటే ఎమ్మెల్యేగా ఆదిమూలపు సురేష్, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఎస్సీ నాయకులు దర్శి వెంకన్న, సురేష్, మన్నం వెంకయ్య, పత్రా బంగారం, తదితరులు పాల్గొన్నారు.

పేదలు, పెత్తందారుల మధ్యే పోటీ

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్
- కాకుటూరివారిపాలెం, మల్లవరప్పాడు గ్రామాలల్లో పల్లె పల్లెకు సిద్ధం



కాకుటూరివారిపాలెంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పారదర్శక పాలన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించారని అన్ని వర్గాలకు మేలు జరిగాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని కాకుటూరివారిపాలెం, మల్లవరప్పాడు గ్రామాల్లో పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమం మంత్రి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో అర్హతగల ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత జగన్నకే దక్కుతుందన్నారు. 2014లో చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టో చూసి మరోసారి మోసపోవద్దని, ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు, ఎమ్మెల్యే స్వామికి ప్రజలు గుర్తుకు వస్తారని ఎద్దేవా చేశారు. ఆచరన సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించారన్నారు. రైతులు, పొదుపు మహిళల రుణాలు మాఫీ చేస్తానని చెప్పి వారిని మోసం చేశారన్నారు. టీడీపీ హయాంలో ఏ పథకం పొందాలన్నా జన్మభూమి కమిటీల సిఫార్సు అవసరమయ్యేదన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. సచివాలయ, వలంటీరు వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం పేదలకు, పెత్తందారుల మధ్య ఎన్నికల జరుగుతున్నాయని తెలిపారు. ఒక వైపు విశ్వసనీయత, మంచి, నమ్మకం ... మరో వైపు కుట్రలు, మోసం, వంచన ఉందని ప్రజలు ఏ వైపు ఉంటారో నిర్ణయం తీసుకోవాలన్నారు. అన్ని వర్గాలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నివాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ మన్నం అరుణకుమారి, మార్తూరి వెంకట్రావు, మేడికొండ రాములు, తొట్టెపూడి చిన్న ఆదినారాయణ తోటేంపూడి సురేష్, అద్దంకి శేషయ్య, మేడికొండ శివరామయ్య, శ్రీపతి శిద్దయ్య, శ్రీపతి నాగేశ్వరరావు, శ్రీపతి విజయ్ బాబు, చొప్పర వెంకటేశ్వర్లు, కొప్పోలు సుబ్బారావు, పెండ్యాల వేణు, దావులూరి సునీల్, పొడిపండ్ల కమళాకర్, కవదకంట్ల వెంకీ, ఉప సర్పంచి చవ్వల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ చీకటి రోజులే



ఇంటింటి ప్రచారంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి



ఇంటింటి ప్రచారంలో చైర్మన్ గఫార్, కౌన్సిలర్ సుజాత, ఏఎంసీ మాజీ చైర్మన్ సరితారెడ్డి

- రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి

కనిగిరి రూరల్: మోసాల చంద్రబాబును నమ్మి ఓటేస్తే మళ్లీ చీకటి రోజులు వస్తాయని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని 7వ వార్డులో ఆదివారం రాత్రి ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం స్థానిక కౌన్సిలర్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టో అంతా మోసమని, సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను బురిడి చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. మేనిఫెస్టోలో అప్పుడే అవ్వతాత పింఛన్ అంశాన్ని తొలగించారని చెప్పారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. కూటిమి నేతల కుట్రలను తరిమికొట్టేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులంతా సమష్టిగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలు న్యాయం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను నూరుశాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వైఎం సరితారెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే నన్నారు. అర్హతే ప్రమాణికంగా ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలు అందించినట్లు చెప్పారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరారు. తొలుత కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరాంరెడ్డి, స్థానిక నాయకులు యాళ్ల కృష్ణారెడ్డి, అచ్చాల శ్రీనివాసుల రెడ్డి, అచ్చాల నరసారెడ్డి, భూమిరెడ్డి రామచంద్రారెడ్డి, పుట్లూరి గోపాల్‌రెడ్డి, తమ్మినేని రమణారెడ్డి, కోడూరి పెద్దిరెడ్డి, తమ్మినేని బొబ్బిరెడ్డి, తలపురెడ్డి కిషోర్, ఏకుల సుబ్బారెడ్డి, తమ్మినేని రామచంద్రారెడ్డి, తమ్మినేని శంకరరెడ్డి, భూమిరెడ్డి రమణారెడ్డి, అచ్చాల అంజిరెడ్డి పార్టీ నేతలకు స్వాగతం పలికి సన్మానించారు. డాక్టర్ పెరుగుమురళీకృష్ణా, చింతలచెరువు సూర్య నారాయణరెడ్డి, రామనబోయిన ప్రశాంతి, శిగా కుమారి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, ఎస్కే జిలానీ, ఎస్కే ఫయాజ్, ఎస్కే ఖాజా, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, వాకుమళ్ల రాజశేఖర్‌రెడ్డి, పిల్లి రఘురామిరెడ్డి, శ్రీహరిరెడ్డి, డాక్టర్ రసూల్, కంటు గురవయ్య, పండ్ల ఖాదర్, రమణారెడ్డి, లక్షర్సు, వి.శివ, నాగూర్‌బీ, భారతి, నాగమణి, షకీలా, మన్సూర్, నాగూర్‌వలి, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి సురేష్



పార్టీలో చేరిన పి.రాళ్లపల్లి గ్రామస్తులను ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణయాదవ్



పామూరులో కండువాలు కప్పి పార్టీలో చేర్చుకుంటున్న జెడ్పీటీసీ సుబ్బయ్య, హుసేన్‌రెడ్డి

కొండపి (సింగరాయకొండ): మండలంలోని పెరిదేపి గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. కొండపి మండలం నేతివారిపాలెంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ప్రచార సమయంలో పెరిదేపి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గంటినపల్లి కోటయ్య, ఈశ్వరమ్మ, ఆదిలక్ష్మి, వెంకటేశ్వర్లు మంత్రి సురేష్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి మంత్రి సురేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వెలిగండ్ల: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని, మళ్లీ జగనన్నను సీఎంను చేసుకుంటే సంక్షేమ ఫథకాలు యధావిధిగా కొనసాగుతాయని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని పి.రాళ్లపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు జెటీసీ గుంటక తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పి.రాళ్లపల్లికి చెందిన మాజీ సర్పంచ్ కడెం శ్రీరాములు, తగరం దేవసహాయం, తగరం డేవిడ్, సలికినీడి యాకోబు, ఎస్ మధు, ఆర్ఎంపీ కె.సిద్ధు లింగం కాశిరెడ్డి, కె. లక్ష్మయ్య పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. రామలింగాపురం గ్రామానికి చెందిన పెరుగు పోతురాజు శనివారం టీడీపీలో చేరారు. టీడీపీ విధానాలు నచ్చక ఆదివారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మళ్లీ వైఎస్సార్‌సీపీలో చేరారు. గజ్జల నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పామూరులో...

పామూరు: మండలంలోని మోపాడు గ్రామం టీడీపీకి చెందిన పలు కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆదివారం మోపాడులో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నుంచి వైఎస్సాఆర్‌సీపీలో చేరిన బోయళ్ల మాధవతో పాటు పలు కుటుంబాల వారికి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి, వేయించి ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల గెలుపుకు కృషి చేస్తామన్నారు. అంబటి కొండారెడ్డి, బూత్‌కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయబాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పోస్టల్ ఓటింగ్ సరళిని పరిశీలించిన దద్దాల



ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: సార్వత్రికల ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓట్ల పోలింగ్ సరళిని ఆదివారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరిశీలించారు. బూత్‌ల వద్దకు వెళ్లి ఓటింగ్ జరుగుతున్న తీరును పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల మద్దుతు వైఎస్సార్ సీపీకే ఉందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లల్లో కూడా వైఎస్సార్ సీపీ అత్యధిక మెజార్టీ వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, వర్గాలు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన జరిగిందన్నారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, జెడ్పీటీసీ సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పోతు వెంకట రమణారెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుపా గోవర్ధన్‌రెడ్డి, చింతం శ్రీనివాసుల యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ ఉన్నారు.

జగనన్నది సంక్షేమ పాలన



కొండబోయినపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, నాయకులు

సీఎస్‌పురం(పామూరు): పేదల పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసయాదవ్, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనావెంకటరెడ్డి అన్నారు. మండలంలోని కొండబోయినపల్లి, కొండ్రాజుపల్లి, పెదగోగులపల్లి గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్ సీపీకి మద్దతుగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ సోదరిలు వరలక్ష్మి, వరకుమారి, పుల్లమ్మ, శ్రీదేవిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణ, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముత్యాల భారతీనారాయణరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, టీయూసీ మేకల బాలుయాదవ్, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జైరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు, ఎస్.ఆంథోని, బసివి చంద్రశేఖర్, వాడా లక్ష్మిరెడ్డి, పులి మాల్యాద్రి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, పి.సుబ్బరామయ్య, పందిటి వెంగళరావు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్.హుస్సేన్ పాల్గొన్నారు.

పీసీపల్లి: అడవపల్లి, గుంటూరు లింగన్నపాలెంలో పార్టీ నాయకుడు బద్దెల లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నుకోవాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణ, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరారు.

జగనన్నకు అండగా నిలుద్దాం

- మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు



మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావును సన్మానిస్తున్న గ్రామస్తులు

సీఎస్‌పురం(పామూరు): అభివృద్ధి కోసం వైఎస్సార్ సీపీని గెలిపించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దామని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, కదిరి విద్యాసంస్థల సీపీ కదిరి పార్థసారది అన్నారు. మండలంలోని కోవిలంపాడులో ఆదివారం సర్పంచ్ షేక్.ఖాదర్‌బీబుజ్జి అధ్యక్షతన గ్రామస్తులు, ముస్లిం మైనారిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు మాట్లాడుతూ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి మైనారిటీలకు వైఎస్ కుటుంబం అండగా నిలిచిందన్నారు. గడిచిన 59 నెలల వైఎస్సార్ సీపీ పాలనలో కోవిలంపాడు పంచాయతీ అభివృద్ధి పథంలో నిలిచి ఉత్తమ పంచాయతీగా ఎన్నికైందన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా కదిరి బాబూరావు, ఆయన సోదరుడు కదరి పార్థసారదిలను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, ఖాసింపీరా, రసూల్‌యాదవ్, ఎలికా బుజ్జి, బలబద్ర ప్రభాకర్, ఖాదర్‌బాషా, గఫూర్, సుభానీ, మహబూబ్‌బాషా, సలాం, చిరంజీవి, ఇస్కపల్లి గౌస్‌బాషా, గోను రాజశేఖర్, ఎం వెంకటనారాయణరెడ్డి, ఎం కాశిరెడ్డి, ఉప సర్పంచ్ టి.బాబూరావు, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించండి



పాకలలో ప్రచారంలో పాల్గొన్న బత్తుల సుప్రజ

సింగరాయకొండ: మండలాభివృద్ధి జరగాలంటే రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని పాకల పంచాయతీ ఓరుగంటిపాలెం, మెయిన్ రోడ్డులో ఆదివారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించడం వలన కలిగే ప్రయోజనాన్ని ప్రజలకు వివరిస్తూ ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్‌కుమార్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కోడూరి అంకయ్య, ఉప సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి, పిచ్చిరెడ్డి, ప్రళయకావేరి శివ, వాయిల శ్రీను, వాయిల కొండయ్య, కాలేషా, షేక్ పర్వీన్, బుర్ల భాస్కరరెడ్డి, బల్లెకూర సుబ్బారావు, పాలెపు మాధవరావు, రాఘవులు, తిరుపాలు, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తో జనరంజక పాలన



టంగుటూరులో ఓట్లు అభ్యర్థిస్తున్న ఆదిములపు విశాల్

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిది జనరంజక పాలనని మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తనయుడు ఆదిమూలపు విశాల్ అన్నారు. టంగుటూరులోని బుచ్చిరాజుపాలెం, వడ్డేపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డాక్టర్ ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలన్నారు. బొడ్డు రవీంద్ర, గడ్డం ఆనందు, కనమాల బాబు, కాకుమాని వరుణ్, తన్నీరు నాగరాజు, అలెగ్జాండర్, తన్నీరు వీరనారాయణ, తేళ్ళ డేవిడ్‌రాజు, పెరూరి కమళాకర్ పాల్గొన్నారు.

ఓటర్లు చైతన్యం కావాలి

- ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి
- నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సబ్‌కలెక్టర్ విద్యాధరి



పోస్టాఫీస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ ఈవీఎం నమూనా

కందుకూరు: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సబ్‌కలెక్టర్ విద్యాధరి అన్నారు. ఓటర్లను చైతన్యవంతం చేసే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎన్‌జీఓ హోంలో పింక్ పోలింగ్ స్టేషన్‌ను ఎన్నికల పరిశీలకులు రామ్‌కుమార్ గౌతమ్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల్లో ప్రజలను భాగస్వాములను చేసేందుకు ఓటర్లను చైతన్యం చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికల్లో తక్కువ పోలింగ్‌శాతం నమోదైన కేంద్రాల్లో ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తామన్నారు. దీనిలో భాగంగా పింక్ పోలింగ్ కేంద్రాల ద్వారా మహిళా ఓటర్లను చైతన్యవంతం చేయడం ప్రధాన ఉద్దేశమని వివరించారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. అలాగే పట్టణంలోని పలు ప్రాతాల్లో భారీ ఈవీఎం నమూనాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం, పోస్టాఫీస్ సెంటర్, డిపో సెంటర్ తదితర ప్రాంతాల్లో ఓటర్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్ల తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉంది అనే వివరాలు ఈ హెల్ప్ డెస్క్‌ల ద్వారా తెలుసుకోవచ్చునని వివరించారు. ఈ ప్రజలు ఈ సౌకర్యాలను ఉపయోగించుకుని, 13న జరిగే ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. డీఎస్పీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యానాదుల సంక్షేమానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

సింగరాయకొండ: యానాదుల సంక్షేమం కోసం కృషి చేయటమే కాక ప్రభుత్వ పథకాల్లో యానాదులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం యానాదుల ఆత్మీయ సమావేశంలో మంత్రి మాట్లాడారు. యానాదులకు ఎన్నో పథకాలను జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. యానాదుల కోసం ప్రత్యేక సొసైటీలను ఏర్పాటు చేసి చేపల అమ్మకాలకు సహకరిస్తామని తెలిపారు. యానాదులకు పదవుల్లో కూడా మొదటి ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, పార్టీ అధికార ప్రతినిధి ఎందేటి వెంకట సుబ్బయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కుడుముల రామచంద్రయ్య, రాకేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ రాపూరి ప్రభావతి, మాజీ జెడ్పీటీసీ చలంచర్ల కోటేశ్వరరావు, సర్పంచ్ వల్లూరి రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ ఝాన్సీ, కత్తి ప్రసాద్, ఎందేటి మురళి, పొన్నం గోపాలరావు, కత్తి ప్రసాద్ పాల్గొన్నారు.

98 మద్యం బాటిళ్లు స్వాధీనం

పామూరు: మండల కేంద్రమైన పామూరులో పలుప్రాంతాల్లో నిబంధనలను అతిక్రమించి అధికంగా మద్యం బాటిళ్లు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆదివారం అరెస్టు చేసినట్లు ఎస్సై యం.సైదుబాబు తెలిపారు. వారి వద్ద నుంచి 98 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పేదల పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డి



కంబాలదిన్నెలో ప్రచారం చేస్తున్న దద్దాల మంజుభార్గవి, నేతలు

పామూరు: పేదల సంక్షేమం కోసంమరోమారు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. మండలంలోని కంబాలదిన్నెలో ఆదివారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహంవద్ద నివాళులర్పించారు. బొట్లగూడూరులో ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, కె.రవికిరణ్‌శర్మల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, గట్లావిజయభాస్కర్‌రెడ్డి, పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, చప్పిడి వరలక్ష్మి, జె.గోవిందయ్య, నీలం వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.